GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 19 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




2లో

# వైద్యో నారాయణ.. గోవింద..!?

## కాసుల కోసం రిపోర్టులు మారుస్తున్న డాక్టర్లు.

- మాల్ లౌక్య శ్రీ ఆసుపత్రిలో దారుణం..!?
- చిన్నారికి డెంగ్యూ ఉందని రిపోర్ట్స్ తయారు..!?
- సాయంత్రానికే తగ్గిపోయిన డెంగ్యూ జ్వరం.. మరో టెస్ట్ ద్వారా బట్టబయలు..!?
- నిలదీసిన చిన్నారి కుటుంబ సభ్యులు.. ఆసుపత్రి ముందు ఆందోళన..!?
- నేను చేసినప్పుడు పాజిటివ్ వచ్చింది.. సాయంత్రానికి తగ్గిపోవచ్చని బుకాయింపు..!?
- నేను కూడా స్థానికుడినే అంటూ..చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం..!?
- కాసుల మోజులో లౌక్యశ్రీ ఆసుపత్రి.. పేదల నడ్డివిరుస్తున్న దుస్థితి..!?
- జిల్లా వైద్య అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమా..!?
- స్థానికుల అండదండలతో నయా దందా..!?

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** వైద్యుడిని దేవుడిలా భావించే ప్రజలు.. ఇప్పుడు ఆసుపత్రి అంటేనే బెంబేలెత్తిపోవాల్సిన పరిస్థితి కనపడుతుంది.. కాసులు ఉంటే చాలు, కాళ్ళ దగ్గరికి వచ్చే వైద్యం..రానురాను కాసుల కోసం ఎంతటి దుస్సాహసానికైనా సిద్దపడుతుంది.!? ఉన్న రోగాలతోనే ప్రజలు భయపడిపోతుంటే, కాగితాల మీద కొత్తగా తయారు అవుతున్న రోగాలను చూసి, రోగులు గుండెలు బాదుకుంటున్నారు.. కాసింత వైద్యం వస్తే చాలు, లక్షల్లో సంపాదించి

# మహేశ్వరం మోడల్ స్కూల్‌లో అసలు ఏం జరుగుతుంది...?

- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై రాజకీయ చదరంగం..?
- గతంలో ఏం జరిగింది....? మరి ఇప్పుడు ఏంజరుగుతుంది..?
- స్కావెంజర్ల వేతనాలలో అవక తవకలు జరిగాయని ఓ వర్గం...!
- అన్ని రూల్స్ ప్రకారమే జరుగుతున్నాయని మరో వర్గం
- ఇందులో ఏది నిజం ......?.ఏది అబద్ధం...?.
- గతంలో ఉన్న ప్రిన్సిపల్ ధనంజయ్ ఏం చేశాడు...?
- ప్రస్తుత ప్రిన్సిపల్ గోపి ఏం చేస్తున్నాడు....?
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన బీజేవైఏం వనం పల్లి శ్రవణ్

9లో




# జర్నలిస్టుల సమస్యలపై సర్కారు ద్వంద వైఖరి

- కమిటీలు, కొత్త పాలసీల పేరుతో కాలయాపన
- తక్షణం పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

9లో


# దంచికొట్టిన వాన

**బహుదూర్‌పురాలో 8.65సెం.మీలు**

**రాగల మరో రెండు రోజులు వర్ష సూచన**

రెండు రోజులుగా గ్రేటర్‌లో వానలు దంచికొడుతున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గురువారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వాన కురిసింది. బహుదూర్‌పురా ప్రాంతంలో అత్యధికంగా 8.65 సెం.మీల వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. ఆవర్తనం ప్రభావంతో రాగల మరో రెండు రోజులు గ్రేటర్ పరిధిలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

# వైద్యో నారాయణ... గోవింద...!?


RAVI DIAGNOSTIC CENTRE
V.T. Nagar, Main Road, Mall, Mdl: Chinthapally, Nalgonda Dist. T.S.
E-mail: raghavardc@gmail.com


Patient Name : Mast.SRIYANSH
Age/Gender : 02 Yrs/MALE
No. : 25091326
Doctor : A.VIJAY

Sample Type : SERUM
Registered On : 18-Sep-2025 03:04:42 PM
Collected On : 18-Sep-2025 03:04:42 PM
Reporting On : 18-Sep-2025 03:51:51 PM

DEPARTMENT OF MICROBIOLOGY
DENGUE IgG, IgM & NS1

| Test Name | | Result |
|---|---|---|
| DENGUE NS1 | : | NEGATIVE |
| DENGUE IgG | | NEGATIVE |
| DENGUE IgM | | NEGATIVE |

Method : Rapid Test


DIAGNOSTIC CENTRE

Patient Name : Master SREEHANSH
Referred By : Dr.T.Rajesh MBBS, DCH
Patient Id : 250918-016
Gender : Male

Department of Serology


| Investigation | | Result |
|---|---|---|
| Dengue NS1 | : | Reactive ( +ve ) |
| Dengue IgG | : | Non - Reactive ( -ve ) |
| Dengue IgM | : | Non - Reactive ( -ve ) |

Note: - The dengue NS1 antigen and antibody is the primary test in the detection o
The Reactive ( +ve ) test result must be confirmed by Elisa Test only

Lab Incharge

(మొదటి పేజీ తరువాయి)

కూడబెట్టుకోవచ్చని ఆలోచిస్తున్న డాక్టర్లు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.. గౌరవప్రదమైన వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చుకొని, పేదల నెత్తురు తాగుతూ కోట్లకు పడగలు ఎత్తుతున్నారు. రాని రోగాలను సృష్టించి, వైద్య వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా మార్చుకుంటున్నారు నెత్తురు మరిగిన కొందరు డాక్టర్లు..!? తేలు మంత్రం రానోడు పాముకు ఏదో చేసినట్లు ఉంది మాల్ లోని లౌక్యశ్రీ ఆసుపత్రి నిర్వాహకం..! స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రెండు సంవత్సరాల వయసు గల, శ్రీయాన్స్ అనే బాలుడికి, ఒంట్లో బాలేదని లౌక్యశ్రీ ఆసుపత్రిలో చూపించుకోవడానికి వెళ్లారు.. అందరూ డాక్టర్లు చేసినట్లే హంగామా క్రియేట్ చేసి.. కొన్ని టెస్ట్ లు చేసినట్లే చేసి డెంగ్యూ జ్వరం వచ్చిందని, వెంటనే ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని, వెరీ సీరియస్ అంటూ.. సీరియస్ గా చూసాడట ఆ డాక్టర్..!? డాక్టర్ చూసినంత సీరియస్ గా, మా బాబుకు సీరియస్ ఏమీ లేదని భావించిన కుటుంబ సభ్యులు, ఇప్పుడే వస్తాము సార్ అని బయటికి వెళ్లి, డాక్టర్ చెప్పిన మాటలపై అనుమానంతో, మరొక్క దగ్గర టెస్ట్ చేయించారు బంధువులు..!? డెంగ్యూ లేదు ఏమి లేదు అంటూ వచ్చిన రిపోర్ట్ లను చూసిన, కుటుంబ సభ్యులు జరుగుతున్న మోసాన్ని గుర్తించారు.!? అమాయక ప్రజలను ఇలా ఎన్ని రోజులు మోసం చేస్తారని, డాక్టర్ ను ప్రశ్నించి ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు..!? గౌరవమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ, నోటికి వచ్చిన అబద్దాలు ఆడుతూ, తెలిసిన తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చి, పేదల ఉసురు సొమ్ము చేసుకుంటున్నారని దుమ్మెత్తి పోసారు..!? ఒకే రోజు గంటల వ్యవధిలోనే, ఎటువంటి ట్రీట్మెంట్ తీసుకోకుండా డెంగ్యూ జ్వరం ఎలా తగ్గుతుందని, అమాయక ప్రజలను ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని, లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..!? కన్నవారి పేగు బంధాన్ని అడ్డుపెట్టుకొని, వైద్యం అనే ముసుగు వేసుకొని డాక్టర్లు చేస్తున్న మోసం అంతాఇంతా కాదని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.!? అనుభవం లేని వారు, కేవలం ఇంజక్షన్ ఇవ్వడం వచ్చిన వారితో వైద్యాలు చేయిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.!? ఇంత జరిగినా, కండ్ల ముందే బాగోతం బయటపడినా, నన్నేమి చెయ్యలేరని, నేను స్థానికుడినే అంటూ ఆ వైద్యుడు చేసిన హంగామా చాలానే ఉందంటున్నారు చూసిన వారు..!?




**జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా..!?**

జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు..!? ఏమాత్రం నిఘా లేకపోవడం వల్లే, ప్రైవేట్ వైద్య దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతుందని అంటున్నారు..!? చుట్టం చూపుగా రావడం, వారిచ్చింది చూసుకోవడం తప్ప, చర్యలు తీసుకోవడం లేదన్నారు.!? ఈ దోపిడీలో అధికారులకు ఏమైనా కమిషన్ ఉందా..!? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.!? వెంటనే లౌక్యశ్రీ ఆసుపత్రిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.. లౌక్యశ్రీ ఆసుపత్రి నిర్వహణపై, నిజానిజాలు మరో క్రైమ్ మిర్రర్ సంచిక ద్వారా మీ ముందుకు..

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**




## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో లార్డ్స్ స్కూల్లో బృంద గాన పోటీలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ బృంద గాన పోటీలు నిర్వహించారు. లార్డ్స్ గ్రూప్ లోని అన్ని బ్రాంచీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల పాటల పోటీ ఆసక్తికరంగా జరిగింది. తెలుగు, హిందీ, సంస్కృత భాషల్లో సాగిన పోటీలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడంలో భారత్ వికాస్ పరిషత్ పాత్ర కీలకమైనదని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిలో ఆత్మవిశ్వాసం నింపడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, భారత్ వికాస్ పరిషత్ ఎల్.బి.నగర్ ఇంచార్జి రామకృష్ణ ఆచార్య, జాతీయ బృంద గాన కో ఆర్డినేటర్ సదా శివ రెడ్డి, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛభారత్

**ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన బీజేపీ నాయకులు**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆలయ ప్రాంగణంలో ఉన్న చెత్త, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో మేలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, బచ్చనబోయిన దేవేందర్,జక్కలి రాజు, బండమీది కిరణ్ సంపతి సుధాకర్, ఎలిజాల శ్రీను, నర్రి నరసింహా పాల్గొన్నారు.



# తనపై మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను పుకార్లను తీవ్రంగా ఖండించిన రాజ్ గోపాల్ రెడ్డి




**సంస్థాన్ నారాయణపూర%శీ%, సెప్టెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు.. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నా. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్న సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీ అన్నా ఎంతో అభిమానం.

### మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం

నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు.

### దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి

కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగింది. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి. భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పాను. గురువారం కూడా నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడానికి వెళుతున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు. నేను గుంటూరు వెళుతున్నాను అంటే మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు. నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళుతున్నాం. దానికి నేను జగన్ ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారు. నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండని తెలంగాణ సమాజాన్ని కోరుతున్న..

# ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**స్కూల్ పిల్లలకి భోజన ప్లేట్స్, నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లింగంవారి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం విద్యార్థిని విద్యార్థులకు ఎస్ సేవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఫౌండేషన్ ఫౌండర్ ఎం ఏ బైగ్,శ్రీనివాస్ చేతులు పిల్లలకు భోజనం ప్లేట్స్,నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్లు, ఎరేజర్లు, ఆట వస్తువులు, డిక్షనరీ తదితర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మాతృభాష మమకారం మర్చిపోకుండా దానికి తోడు ఇంగ్లీష్ కూడా అనార్గళంగా నేర్చుకోండి పై చదువులకు వెళ్లాలన్న కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగాలన్న ఉద్యోగ రీత్యా కూడా ఎంతో అవసరం ఎందుకంటే రేపటి తరానికి ఇంగ్లీషు అనేది జీవితంతో ముడిపడి ఉంది అందుకే మేము ఇచ్చిన స్టేషనరీ సామాగ్రి ఉపయోగించుకుంటూ చక్కగా చదువుకోవాలని స్టేషనరీ పరంగా ఏ అవసరం ఉన్నా అందిస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ మా స్కూల్ పిల్లలకి చదువుకు అవసరమైన స్టేషనరీ సామాగ్రి ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న మా స్కూల్ పిల్లలకి అవసరమైన మెటీరియల్ అందించినందుకు చాలా సంతోషం అన్నారు.సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ ఉన్న ఊరిని కన్నతల్లిని ఎప్పటికీ మర్చిపోవద్దు అందులో భాగంగా నా వంతు మాట సహాయంగా మన స్కూల్ పిల్లలకి ఎప్పటికీ అందుబాటులో ఉంటానని బాగా చదువుకొని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శశికళ, సూపర్వైజర్ నిర్మల, కత్తుల నరసింహ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి




**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సేవా పక్షంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను గురువారం నాడు సేవా పక్షంలో భాగంగా మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు , రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి , రంగారెడ్డి జిల్ల బీజేపీ ఉపాధ్యక్షులు గంగల రాధ కృష్ణ యాదవ్ ,కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి , బీజేపీ సీనియర్ నాయకులు రాజు ,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు గుమ్మడి సాయి సుకుమార్ పటేల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్,సీనియర్ నాయకులు, మోహిత్ దుత్త, సంతోష్, మాణిక్ దత్త, రాహుల్, సురేష్, ప్రశాంత్, శ్రీకాంత్, అనిల్ కుమార్ పటేల్, ధ్రువ, మహిళా మోర్చా నాయకురాలు వినీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సరిపడ యూరియా సరఫరా : ఆర్డీఓ శ్రీదేవి

**మునుగోడులో యూరియా పంపిణీ పరిశీలించిన ఆర్డీఓ శ్రీదేవి**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు.. చండూరు ఆర్టిఓ శ్రీదేవి, ఇన్చార్జి తహసిల్దార్ నరేష్,ఏవో పద్మజ తో కలిసి యురియా పంపిణీని పరిశీలించారు .యూరియా నిల్వ, పంపిణీ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు..రైతులకు ఇబ్బందులు కలుగకుండా యూరియా అందించాలని సంఘం సిబ్బందికి సూచించారు...ఆమె రైతులను యూరియా సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు..ప్రతి రైతుకు సరిపడ యూరియాను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఏవో పద్మజ, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం చేయండి

**ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నవాబ్ పేట్ ఆర్ఆర్ఆర్ బాధిత రైతుల వినతి.**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రీజినల్ రింగ్ రోడ్డు కారణంగా భూములు కోల్పోతున్నామని తమకు న్యాయం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నవాబ్ పేట్ మండల రైతులు మొరపెట్టుకున్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద,చించల్ పేట్,దాత్తాపూర్,వట్టిమీనేపల్లి, యావపూర్ గ్రామాల రైతులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.భూములు పోతే రోడ్డుపాలవుతామని ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేని కోరారు.పాత అలైన్‌మెంట్ ప్రకారమే రోడ్డు వేయాలని విన్నవించారు.మా గ్రామాలల్లో పేదలు,చిన్న,సన్నకారు రైతులంతా వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్నామని..తమ పచ్చని పొలాల మీదుగా ట్రిపులార్‌ను నిర్మిస్తే తమ పిల్లల భవిష్యత్తు ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మూడుమార్లు అలైన్‌మెంట్‌ను మార్చారన్నారు.నిరుపేద కుటుంబాలకు చెందిన తమపై ప్రభుత్వం జాలి చూపి మా గ్రామాలను వదిలి గతంలో ప్రతిపాదించిన విధంగానే రోడ్డును నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ఎమ్మెల్యే స్పందించి రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,న్యాయం జరిగేలా చూస్తానని వారికీ హామీ ఇచ్చారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత కూడ వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యేకు ఈ వినతిపత్రం అందజేసిన వారిలో పద్మరావు,శ్రీకాంత్, శ్రీను, రాములు, శాంత్ కుమార్,చాన్ పాషా, యూసుఫ్, శివ, అనంతయ్య, మొదలైన రైతులు ఉన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సుంకరి భిక్షం గౌడ్

- ఉపాధ్యాయ సమస్యల చర్చ
- హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యములో రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన మునుగోడు మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ సాధారణంగా కలిసి పలు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు..వర్కింగ్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా ఉంచాలని ,సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే సిపిఎస్ రద్దు చేసే ఉత్తర్వులు ఇవ్వాలని సిఎం రేవంత్ కు వినతి పత్రం అందజేశారు..ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి గెలుపు కోసం కీలక భూమిక పోషించి,ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి చెరగని ముద్ర వేసుకున్నారు..మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 90 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 210 కి పెంచడంతోపాటు పాఠశాల విద్య అభివృద్ధిలో సుంకరి భిక్షం గౌడ్ అందరికీ ఆదర్శ వంతుడు అయ్యాడని, పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కావడంతో పీఆర్ టియు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసుఫ్ పాషా,మేకల అన్నపురెడ్డి లు పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో బాలింగ్ గౌతమ్ గౌడ్..

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హఫీజ్ పేట్ 109 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రంజిత్ రెడ్డి నివాసంలో వారిచే కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి భారీ గజమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ గౌడ్, సయ్యద్ సాదిక్, రాము, డోనాల్డ్, మల్లేష్ గౌడ్, సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.



# విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే


- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.
- ఘనంగా నవాబ్ పేటలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని..అలాంటి ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మన బాధ్యత అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.గురువారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి పంక్షన్ హాలులో ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరైయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు.విద్య అనేది ఉద్యోగం కోసమే కాకుండా గొప్ప సమాజ నిర్మాణం కోసం అవసరం అన్నారు.సమాజ భవిష్యత్ ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని..రేపటి భవిష్యత్ తరగతి గదుల్లోనే నిర్మించబడుతుందని,అది ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమని అన్నారు.ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ముఖ్యమన్నారు.నేడు యువత ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి,ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలుగా మారుతున్నారని,వాటి నుంచి దూరం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి,సత్కరించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మండలంలో ప్రతిభావంతమైన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ,విద్యార్థుల భవిష్యత్‌ను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అభినందించారు.అనంతరం మండల స్థాయి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథో గీత సింగ్,వైస్ చైర్మన్ బాల్వంత్ రెడ్డి,గుడ్డి మల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,ఎంఈఓ అబ్దుల్ రహమాన్, ఎంపీడీఓ అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, శివప్రియ, ఏఎంసీ డైరెక్టర్స్ నర్సింహ రెడ్డి, ఖాదీర్, సీనియర్ నాయకులు మల్లా రెడ్డి, నాగ్గిరెడ్డి,ఏక్బాల్, ప్రభాకర్, సుధాకర్ రెడ్డి, మండలంలోని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల వెలుతున్న అక్రమ నిర్మాణాలు

- ఫిర్యాదులు అందుతున్న అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం
- తూతూ మంత్రంగా నోటీసులు...చర్యలు మాత్రం శూన్యం
- అక్రమ సంపాదనే ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు
- లక్షలు కొట్టు...అదనపు అంతస్తులు కట్టు.... అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసుకో
- కూకట్ పల్లి సర్కిల్ లో అక్రమ నిర్మాణాలకు ఆర్యం పోస్తుందే టౌన్ ప్లానింగ్ అధికారులు
- అవినీతి అధికారులను...అక్రమ నిర్మాణదారులను ఆపేది ఎవరు...? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు







**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బంది చేతులు తడుపుతూ నిర్మాణదారులు అనుమతిని మించిన అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా చేపడుతున్నా అధికారులు స్పందించకపోవడంతో కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధికి తూట్లు పడుతున్నాయి. ఒకరిని మించి మరొకరు భారీ నుంచి అతి భారీ నిర్మాణాలు చేపడుతూ జిహెచ్ఎంసి నిధులకు గండి కొడుతున్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడడం లేదు. కూకట్ పల్లి డివిజన్లోని సంగీత్ నగర్, పాపారాయుడు నగర్, బాలకృష్ణ నగర్ , రామారావు నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్లోని ధరణి నగర్ ఫేస్ టూ, ఎల్లమ్మబండ, హైదర్ నగర్ డివిజన్లోని అడ్డగుట్ట, హెచ్ఎంటి హిల్స్, శ్రీనివాస కాలనీ, వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ, వెంకటేశ్వర్ నగర్, మాధవరం కాలనీ, కమలా ప్రసన్న నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విధులను సైతం విస్మరించిన దాఖలాలు కూకట్ పల్లి సర్కిల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికార సిబ్బంది కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కనపడకపోవడంతో నిర్మాణదారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. కూకట్ పల్లి లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణదారుల వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులు మధ్యవర్తులుగా వివరిస్తూ అధికారుల చేతులు తడుపుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కూకట్ పల్లి లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులే కొండంత అండదండలుగా ఉంటూ తమ కిందస్థాయి సిబ్బంది చేత అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నిర్మాణాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కూకట్ పల్లి సర్కిల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలతో స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న అభివృద్ధి నిరంతరం కుంటుపడుతూ తిరిగి చేపట్టాల్సిన పరిస్థితి దాపురిస్తుందని తక్షణమే ఉన్నతాధికారులు మేలుకొని కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ నుండి ప్రగతి నగర్ వెళ్లే మెయిన్ రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు, కాలనీ వాసుల సమాచారం మేరకు ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారితో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ పోల్స్, ఎండిపోయిన చెట్లు వల్ల ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అదేవిధంగా ప్రజలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, డివిజన్ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏ ఎస్ ఐ ప్రభాకర్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్ మెన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలు కనిపెట్టింది విరాట్ విశ్వకర్మ

**మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** నాగరికతలో భాగంగా కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలను కనిపెట్టింది విశ్వకర్మ అని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ లో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిముట్లు సృష్టించిన మహనీయుడు విశ్వకర్మ అని, వారి జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, తుకారాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్1 లో విద్యుత్ ఉన్నతాధికారుల పర్యటన

- బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు వినతి మేరకు అవసరమయిన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- హామీ ఇచ్చిన డిఈ జనప్రియ, ఏడిఈ ప్రసాద్ ఆల్విన్ కాలనీ సెక్షన్ ఏఈ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ 1 లో గల విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఇళ్లను అనుకొని ఉండటం తో ఇటీవల కురిసిన భారీ వర్షాల ఆవల్ల షాక్ సర్క్యూట్ వస్తున్నాయని ప్రగతి నగర్ 1 అధ్యక్షులు మాచర్ల విష్ణు డీఈ ప్రియ, ఏడిఇ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులు గురువారం బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు తో కలిసి బస్తీలో పర్యటించారు. సమస్యల పై స్పందించిన అధికారులు అతి త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే సమస్యను పరిష్కరించ్చే విధంగా చర్యలు తీసుకుంటామని బస్తీ వసులకు హామీ ఇచ్చారు. బస్తీ లో చేపడుతున్న నిర్మాణాలను విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండేటట్టు



జాగ్రత్తలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ పీరు నాయక్, లైన్మెన్ తులసిరాం, ప్రగతి నగర్ జెనరల్ సెక్రటరీ రఘు గౌడ్, క్యాషియర్ శంకర రావు, శ్రీరాములు వెంకటేష్, వాణి, అనిత, రాజేందర్ నాయక్, శివ, బాలరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

- అర్హులకు రూ.1,47,500 వేల ముఖ్యమంత్రి సహాయనిది అందచేసిన బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** పేద ప్రజలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ కి చెందిన షేక్ తోఫిక్ కి భార్య బేబీ ఆఫ్ జాస్మిన్ రూ. 60,000 వేలు, కెపిహెచ్బి డివిజన్ కి చెందిన జంకడం నవీన్ కుమార్ డిఎన్ఏ టీవీ తండ్రి జె నర్సింగరావు రూ. 60,000 వేలు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన కొలిపార శ్రీనివాస కిషోర్ తండ్రి కె వెంకటేశ్వర్లు 27,500 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,47,500/- రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా గురువారం కూకట్ పల్లి



నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాబ్, బాకీ, నర్సింగ్ రావు, మధు, నయీమ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు గురువారం కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్ పెద్దమ్మ ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేకు కట్ చేసి గంధం రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించడం ద్వారా పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్



రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరిసతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి, రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు రంజిత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు రంజిత్ రెడ్డి

**గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సత్తూర్ శిరీష**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తూర్ శిరీష ఆయనను మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువతో సత్కరించి, పూల బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తూర్ శిరీష మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ, ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు రంజిత్ రెడ్డి అని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆమె మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మధు, గాయత్రి, శ్రీనివాస్ గౌడ్, పద్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 22 నుండి అంగరంగ వైభవంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, ముత్యాలు, వేణు, వీరేష్, దుగ్గి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ నవరాత్రి ఉత్సవం 40 పాఠశాలల నుండి 2000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు. అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ ఆచార సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందంగా ఆడిపాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రాధాన్యతగా తెలంగాణ రాష్ట్రంలో జరుపుకోవడం మన ఆనవాయితీ అని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకుంటారని అందరికీ అమ్మవారి కృప ఉండేలా కోరుకున్నట్లుగా తెలియజేశారు. విద్యార్థులతో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏఆర్ పవన్ కుమార్, కార్యదర్శి పి త్రిమూర్తులు, ఖజాంచి, శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి సత్యవాణి గారు, ట్రాస్మా అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్ ఎన్ రావు, విజయ్, సలీం, రోజి, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 21న ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగే ఎంగిలిపూల బతుకమ్మ ను ఘనంగా నిర్వహించబోతున్నామని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మను విజయవంతం చేయాలని ఫతేనగర్ డివిజన్ సంబంధించిన సోదరీ మణులతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం భగత్ సింగ్ పార్కు లో సమావేశాన్ని నిర్వహించారు. 21 న అందరూ ప్రతి ఏడాదిలాగా పాల్గొని బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ సంబంధించిన మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## నేడు స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**వైద్యాధికారి మాధురి**




**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** భారతప్రభుత్వం నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ పథకంలో బాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉంటారని డాక్టర్ మాధురి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలములోని మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు..మహిళలకు స్క్రీనింగ్ టెస్టులు,ఉచిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు..

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థిగా దేదీప్య

**హర్షం వ్యక్తం చేసిన కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి పురస్కారంలో భాగంగా ఈ సంవత్సరం కూకట్ పల్లి డివిజన్ లోని దీనబంధు కాలనీలో గల కాకతీయ హై స్కూల్ నుండి పడవతరగతి అభ్యసిస్తున్న డి. దేదీప్య ను ఉత్తమ విద్యార్థినిగా నిర్ణయించి అవార్డు ప్రధానం చేశారు. అనంతరం కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థిగా ఎంపికవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ ఇలానే మన స్కూల్ ప్రతీ విద్యార్థి శ్రద్ధతో చదివి ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మంచిపేరు తేవాలంటూ ఇలాంటి పురస్కారాలు మరెన్నో సాధించాలని అన్నారు. విద్యార్థిని అమ్మ ( నాగమణి ) మాట్లాడుతూ వారి కుమార్తె దేదీప్య కు ఉత్తమ విద్యార్థి అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. ఎస్.యెన్. మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్, కవిత, దుర్గ భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# టీఎల్ఎం తో పాఠ్యాంశాల్లోని ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుంది: డీఈఓ రమేష్ కుమార్

- రాష్ట్రస్థాయికి ఎంపికైన 8 ప్రదర్శనలు
- విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** టీఎల్ఎం మేళాతో విద్యార్థులకు సులభతరంగా బోధన చేయడానికి అవకాశం ఉంటుందని, అధ్యాపకుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా తరగతి గదిలో టిఎల్ఎం ఒక దిక్సూచిగా పనిచేసి, కొత్త ఆవిష్కరణలకు నాంది పడుతుందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ మాట్లాడుతూ.. తరగతి గదిలో విద్యాబోధనకు టీఎల్ఎం కొత్త ఆవిష్కరణలకు దిక్సూచిగా పనిచేస్తుందని, తరగతి గదిలో టిఎల్ఎం అత్యంత అవసరమన్నారు. రెడీమేడ్గా కాకుండా ఉపాధ్యాయులు సొంతంగా తయారు చేసిన టీఎల్ఎంలను ఉపయోగిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికై న టీఎల్ఎలకు సృజనాత్మకత జోడించి ప్రదర్శించాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రదర్శనలను రూపొందిన ఉపాధ్యాయ మెమొంటోలను అందజేశారు. అంతకుమందు సెక్టోరియల్ అధికారులు, కిరణ్ కుమార్, శోభారాణి, మండల విద్యాధికారులు మేళాను పారంభించారు. జిల్లాలోని 20 మండలాల నుంచి మొత్తం జిల్లా స్థాయిలో టీఎల్ఎం మేళా 200 ప్రదర్శనలను ప్రదర్శించారు. నాలుగు విభాగాల నుంచి 8 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు.

**రాష్ట్ర స్థాయికి ఎంపికై న ఎగ్జిబిట్లు**

ఇంగ్లిష్ విభాగంలో భాగ్యలక్ష్మి (ప్రాథమిక పాఠశాల కారుకొండ, బిజినపల్లి మండలం), ఎం శ్రీలక్ష్మి (ప్రాథమికోన్నత పాఠశాల లక్ష్మాపూర్, అచ్చంపేట మండలం). తెలుగు విభాగంలో చంద్రకళ (ప్రాథమికోన్నత పాఠశాల వరదల కొల్లాపూర్ మండలం,పి అనిల్ (ప్రాథమికోన్నత పాఠశాల అప్పాయిపల్లి, లింగాల మండలం), గణితం విభాగంలో కే ఎల్లయ్య (ప్రాథమిక పాఠశాల అమ్రాబాద్, అమ్రాబాద్ మండలం), ఎస్ బ్రహ్మచారి (ప్రాథమిక పాఠశాల, ముష్టిపల్లి, పెద్దకొత్తపల్లి మండలం), ఎన్విరాన్మెంట్ సైన్స్ విభాగంలో జే. మోతి భాయ్ (ప్రాథమికోన్నత పాఠశాల ఇప్పలపల్లి, పదరా మండలం), జే వేణు ప్రాథమిక పాఠశాల గౌరారం, బిజినపల్లి మండలం, ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్, శోభారాణి, మురళీధర్ రెడ్డి, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, కార్యక్రమానికి వ్యాఖ్యాతిగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు కవి గుడిపల్లి నిరంజన్, వెంకటేశ్వర శెట్టి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి కార్పొరేటర్: సునీత రాము యాదవ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ లో 10 లక్షల రూపాయల తో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గురువారం ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయానికి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. డివిజన్ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. వర్షాకాలం లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యల నెలకొన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్రీడలతోనే విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదల

- డిఇఓ రమేష్ కుమార్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యార్థులు జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగకరమని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. గురువారం తాడూర్ మండల స్థాయి పాఠశాలల క్రీడాల సెలక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈఓ ఏ రమేష్ కుమార్ హాజరయ్యారు. జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనే తాడూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులను అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, మరియు వాలీబాల్ క్రీడలకు జిల్లా స్థాయిలో పాల్గొనబోయే క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ... శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటంతోపాటు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. చదువుకు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు గౌడ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, అనిల్ కుమార్, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## దేవాలయ మాజీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ బోయపల్లి సురేందర్ గౌడ్, యాదయ్య గౌడ్ కుటుంబాన్ని మునుగోడు బిఆర్ఎస్ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల సురేందర్ గౌడ్ తల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ మృతి చెందడంతో దశ దినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్ రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ , ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, బోయపల్లి అనంత్ కుమార్, కురుపాటి లక్ష్మయ్య,తేలుకుంట్ల జానయ్య , బోయపల్లి రమేష్ , ఇరిగి రామన్న, బోడ శ్రీకాంత్, దాసరి వెంకటయ్య, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జగదీష్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన మల్కాజ్గిరి డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి డివిజన్ పరిధిలోని సరికొండ నరసింహ రెడ్డి కళ్యాణ మండపం వద్ద ఉన్న నాలా లో డంపింగ్ యార్డు చెత్త కుప్పలు నాలా లో ఇరుక్కుపోయి వర్షపు నీరు మొత్తం రోడ్డుపైకి చేరి చెరువు తలపించిందన్నారు. దీనివలన అక్కడ నుండి రాకపోకలు సాగించే వాహనదారులు తీరా ఇబ్బందులు పడ్డారన్నారు. వెంటనే స్థానిక కాలనీవాసులతో కలిసి రోడ్డుపై వర్షపు నీరులో వ్యర్థాలను తొలగించి నీరు పోయేలా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలం ప్రజలు,వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ వాసులు ప్రదీప్,సతీష్,రాజు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఎవం హరిత్ విద్యాలయ రేటింగ్ పై శిక్షణ




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు ఏంఆర్సీ భవనంలో పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఎవం హరిత్ విద్యాలయ రేటింగ్ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమములో మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఎవం హరిత్ విద్యాలయ రేటింగ్ లో పాఠశాలలు ఈనెల 30 లోగా ఆన్లైన్ నమోదు చేసుకోవాలని సూచించారు..

# పేదల మనిషి రంజిత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కప్పాటి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ బాగుండాలని కోరుకునే వ్యక్తిత్వం, అందర్నీ చిరునవ్వుతో పలకరించే కల్మషం లేని వ్యక్తి, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని వారు అన్నారు.

# అక్రమ ఇసుక డంపు సీజ్

- అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు- ఎస్ఐ జగన్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామం సమీపంలోని సాయిగాని బావి వద్ద అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును పోలీసులు గురువారం సీజ్ చేశారు. మునుగోడు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి లారీల ద్వారా రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సై జగన్ అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా, పోలీసులు ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున నిల్వ ఉన్న ఇసుకను గుర్తించి, డంపును సీజ్ చేశారు. విచారణలో ఈ డంపు పుట్టపాక గ్రామానికి చెందిన ఈదుల రాకేష్ అనే వ్యక్తిదిగా తేలింది. దీంతో పోలీసులు రాకేష్‌పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్ మాట్లాడుతూ, ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినా, లేదా నిల్వ చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

- నంచర్ల రామాలయంలో పరిసరాల పరిశుభ్రత
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** మండలంలోని నంచర్ల గ్రామంలో 1300 సంవత్సరాల క్రితం నిర్మించబడిన అతి ప్రాచీనమైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని జాతీయ పార్టీ ఆదేశానుసారం 15 రోజుల పాటు సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ప్రపంచ నాయకుడు యుగ పురుషుడు గౌరవ మాన్యశ్రీ దామోదర్ దాస్ నరేంద్ర మోడీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భారతదేశాన్ని సుభిక్షంగా పాలించి భారత ప్రజలకు రక్షకునిగా సేవకుడిగా సేవలు అందించే విధంగా ఆ శ్రీరామచంద్రుడు సహకరించాలని సీతా సమేత శ్రీరామచంద్రుని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈకార్యక్రమమంలో ప్రోగ్రామ్ ఇంచార్జీ కట్ట మహేష్, మండల కన్వీనర్ జక్కుల హరీష్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ, మండల ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య, ఉపాధ్యక్షుడు సాయిల్ల తిరుపతి, కార్యదర్శి కడారి జనార్ధన్, అంకం అనిల్, యువమోర్చ నాయకులు చేపూరి సురేశ్, నిఖిల్ గౌడ్, పలుమారు అంజన్న

# కార్మికుల సంక్షేమానికి భీమా పథకాలు ఉపయోగించుకోవాలి

- ప్లంబర్, ఎలక్ట్రిషన్ కార్మికులకు బీమా కార్డులు పంపిణీ
- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** కార్మికుల సంక్షేమానికి బీమా పథకాలు ఉపయోగించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ తో కలిసి కార్మికులను ఏఐటియుసి లో కి కండువా కప్పి ఆహ్వానించి అనంతరం సమగ్ర భద్రత భీమా పథకం కార్డులను ప్లంబర్ ఎలక్ట్రిషన్ కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సమాజానికి వెన్నుముక లాంటి వారు ఇలాంటి కార్మికులకు ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. పనిచేసిన సమయాలలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా కుటుంబాలు ఇబ్బంది కలగాకుండా ఉండేందుకు ఈ బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ,నాయకులు వీరమల్ల యాదయ్య, ముత్యాల అంజయ్య,పల్లె మల్లారెడ్డి,ఎర్రోళ్ల లింగస్వామి, దుబ్బాక సంజీవ, బోయ శంకరయ్య, సింగపంగా రమేష్, శంకరయ్య, అర్జున్, వంశీ,రాపర్తి గోవర్ధన్,బైకని శ్రీను, పొట్ట గణేష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు..!

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి.



**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):**బిఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అక్రమ కేసులు బనాయిస్తే కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి, ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నానని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన ప్యారసాని లక్ష్మమ్మ, కొండి రమేష్, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్మ గారి అశ్విత్,కొమ్మ గారి అక్షయ్ కుమార్ లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులనుస్థానిక నాయకుల చేతులమీదుగా లబ్దిదారులకు ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకుల సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరెడ్డి,నవీన్ కుమార్, ఆంజనేయులు,ప్రభాకర్ రెడ్డి,భూపాల్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి, యాదయ్య, ఈశ్వర్ రాజు, మల్లేష్ యాదవ్, జంగయ్య, నాయకులు యాదయ్య గౌడ్,కుమార్ గౌడ్,జగన్ రెడ్డి, మహేందర్ రెడ్డి,కృష్ణ,సాజీద్,రజినీకాంత్ గౌడ్,శ్రీను,జంగయ్య,నాగిళ్ల వెంకటేష్,బద్రు నాయక్, శ్రీనివాస్,విజయ్ మురళి,వెంకటయ్య,సంతోష్, బాలు,శ్రీను,నాగరాజు ఫైజాల్,మల్లేష్,శ్రీను, రామస్వామి,సహదేవ్ సత్తయ్య డాక్టర్ వెంకటేష్ చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సర్కారు ద్వంద వైఖరి

**ఎల్బీనగర్ (క్రైమ్ మిర్రర్) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, కమిటీలు, కొత్త పాలసీల పేరుతో ఊరిస్తూ కాలయాపన చేస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య విమర్శించారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని పదే పదే చెప్పడమే తప్ప, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరగా ఏం చేశారో, ఎక్కడ అండగా ఉన్నారో పాలకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఎల్బీనగర్ లో ఇటీవల ఎన్నికైన పలువురు డబ్ల్యూజేఎఫ్ కమిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు వైద్యం అందిస్తున్నారా? ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జర్నలిస్టులకు సహాయం అందుతుందా? జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నా పట్టించుకుంటున్నారా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇంత వరకు కొత్త అక్రిడిటేషన్ కార్డులిచ్చారా చిన్న, మధ్య తరహా పత్రికలను ఏంప్యానల్ చేశారా జర్నలిస్టులకు అవార్డులు కాదు కదా, కనీసం సమయానికి ఆర్థికంగా ఆదుకుంటున్నారా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నా, అక్రమ కేసులు బనాయిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జర్నలిస్టులపై దాడులు చేసిన ప్రజాప్రతినిధులను రక్షిస్తున్న పోలీసులు తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని,



దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని అన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం కాలం నుంచి వేచి చూస్తున్నాయని, కనీసం ఈ ప్రభుత్వ అయినా ఎంప్యానెల్ చేయడంలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే అనుసరిస్తుందని, అందులో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వంలో అక్రెడిటేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని, వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండేండ్లు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప, చేసింది శూన్యమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అక్రెడిటేషన్ల జారీకి ప్రభుత్వం కొత్త పాలసీతో జీవో తీసుకురాబోతుందని, కొత్త జీవో ద్వారా అక్రెడిటేషన్ కార్డులను భారీగా తగ్గించబోతున్నట్లు తెలుస్తుందని, అదే జరిగితే వెంటనే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రతిపాదిత సభ్యుడు సానెం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రషీద్, అడ్వయిజర్ కిరణ్ తదితరులతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్‌లో అసలు ఏం జరుగుతుంది...?

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మోడల్ స్కూల్ చుట్టూ రాజకీయ చదరంగం పాఠశాలలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయని గత నాలుగు ఐదు రోజుల నుండి వివిధ పత్రికల్లో వస్తున్న వార్తలు అందులో నిజమెంత...?అనేది ప్రజల్లో పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ మోడల్ స్కూల్ చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ పై వస్తున్న ఆరోపణలు తెలుసుకున్న మహేశ్వరం బీజేవైఎం అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మహేశ్వరం మోడల్ స్కూల్ పై దుష్ప్రచారం చేయడానికి కొందరు రాజకీయ ప్రలోభాలకోసం కావాలని కుట్రలు చేస్తున్నారని శ్రవణ్ అన్నారు.మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి అవకతవకలు జరగలేదు అంతా పారదర్శకంగా ఉందని శ్రవణ్ అన్నారు.స్కావెంజర్లకు వేతనం గత ప్రిన్సిపాల్ 2024లో తీర్మానం ప్రకారం 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు కూడ అదేవిధంగా ఇస్తున్నారని అన్నారు. కానీ వారు జీతం సరిపోవటం లేదని 10000 రూపాయలు అడిగారు. వారి విజ్ఞప్తి వల్ల 10,000 రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. గతంలో 7000 ఇచ్చారు ఇప్పుడు 10000 ఇవ్వాలని స్కావెంజర్ల కోరారు.స్కావెంజర్లకు 10000 ఇవ్వాలని కానీ 7000 మాత్రమే ఇచ్చారని ,ఇటీవల పేపర్లలో రావడంతో డీఈఓ స్పందించి వెంటనే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు వెంటనే వారికి మిగతా మూడు వేలు ఇవ్వాలని ఆదేశించడంతో వారికి 3000 ఇచ్చి సంతకం తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా స్కామ్ జరగలేదని అందరి తీర్మానం ఆమోదంతో వారికి డబ్బులు ఇవ్వడం జరిగిందని ఇక్కడ పారదర్శకంగా ఉన్న కొందరు వ్యక్తిగతంగా రాజకీయాలు కుట్ర



చేస్తూ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై దుష్ప్రచారం చేయాలని చూస్తున్నారని అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన ధనుంజయ్ అవినీతి చేసినా ఎందుకు పట్టించుకోలేదని శ్రవణ్ ప్రశ్నించారు. గత ప్రిన్సిపాల్ ధనుంజయ లక్షల రూపాయలు స్కామ్ జరిగిందని ఆధారాలతో సహా నిరూపిస్తానని ఎప్పుడు ఎక్కడైన చర్చకు సిద్ధమని శ్రవణ సవాల్ విసిరారు.గత ప్రిన్సిపాల్ ధనుంజయ్ విద్యార్థులందరూ ఫారన్ కు తీసుకుపోవాలని విద్యార్థులతో పాటు స్కూలుకు సంబంధం లేని ఐదుగురికి ఎలా వీసా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఇతరులకు వీసా ఇవ్వడంపై ఖండిస్తూ వారికి ఎలా వచ్చాయి ఏం జరిగిందో పూర్తిగా విచారణ జరిపించాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈ ఐదుగురికె కాకుండా వీసాలు ఇంకా ఎవరెవరికి ఇచ్చారు అని పూర్తిగా విచారణ జరిపించి నిజ నిర్ధారణ చేయాలని అన్నారు.మహేశ్వరం ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా మహేశ్వరం నుండి తరలిపోతుంటే ఎవరూ పట్టించుకోరు కానీ ఆదర్శవంతమైన మోడల్ స్కూల్లో కూడా ఇక్కడ నుండి తరలించాలని కుట్ర జరుగుతుందా అని ఆయన ప్రశ్నించారు. స్కూల్లో విద్యార్థులకు తినడానికి భోజన హాల్ లేక ఎండలో వానలో తింటున్నారని , భోజనాలు ఉండడానికి వంటశాల లేక ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యలు పట్టించుకోరు కానీ ఎలాంటి స్కాం చేయని ప్రిన్సిపాల్ పై స్కాం జరిగిందని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని శ్రవణ్ ప్రశ్నించారు. పాలిటెక్నిక్ కాలేజీకి గతంలో ఐదు కోట్లు మంజూరు అయితే ఇప్పటివరకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కారం చేసే ఆలోచన చేయకుండా కేవలం మోడల్ స్కూల్ పై అసత్య ఆరోపణలు చేయడానికి కొందరు కుట్ర చేస్తున్నారని శ్రవణ్ అన్నారు. మోడల్ స్కూల్ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒకరు కరించాలని కోరారు. ఒకవేళ నిజంగానే మోడల్ స్కూల్లో జరిగితే జిల్లా కలెక్టర్ డీఈఓ ఎంఈఓ ఇతర అధికారులకు ఫిర్యాదు చేయాలని అంతేకాని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని శ్రవణ హితువు పలికారు.